సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం | పేజీలు : 8 | 18 జూలై 2024


## ఆశీర్వదించారు.. అభివృద్ధి చేసి చూపిస్తా...



బోడుప్పల్ నూతన మేయర్ తోటకూర అజయ్ యాదవ్

మిగతా 8లో



మొహరం వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## త్యాగానికి ప్రతీక మొహర్రం

### తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్న్యూస్ (జులై 17)ః త్యాగనిరతికి ప్రతీకగా మొహరం పర్వదినం అని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మొహరం పర్వదినం సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డి పెట్‌లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై మొహరం త్యాగనిరతికి ప్రతికగా మాత్రమే కాకుండా మతసామరస్యానికి చిన్నంగా హిందూ ముస్లింలు కలిసి జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ మొహరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పెట్టుబడి సాయం అందేనా...!

- ఇప్పటికే ప్రారంభమైన వానకాలం సాగు పనులు
- మరింత ఆలస్యం కానున్న రైతు భరోసా
- విధివిధానాల ఖరారుకు మంత్రివర్గ ఉప సంఘం
- ముఖ్యమంత్రి ఆదేశాలతో జులై 15న నివేదిక పంపిన అధికారులు
- రుణమాఫీ పైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 17)ఃజిల్లాలో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన రైతు బంధు పథకానికి బదులు రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. విధి విధానాలను ఖరారు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడంతో పెట్టుబడి సాయం మరింత ఆలస్యం కానుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీల పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అందులో భాగంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని చెప్పింది. ఈ పథకం ద్వారా ఒక్కో ఎకరానికి రెండు సీజన్లకు కలిపి రూ. 15వేల చొప్పున కౌలు రైతులకు కూడా అంతే మొత్తాన్ని, రైతు కూలీలకు రూ. 12వేల చొప్పున సాయం అందజేస్తామని ప్రకటించింది. అంతకు ముందు ఇదే పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని అమలు చేసింది. పట్టా కలిగిన వారందరికి సీజన్ కు రూ. 5వేల చొప్పున రెండు దఫాలు మొత్తం ఎకరాకు రూ. 10 వేల సాయం అందజేశారు. ఇందులో కౌలు రైతులకు ఎలాంటి సాయం అందించలేదు.

**వెంటనే రైతులకు పెట్టుబడి సాయం అందించాలి...**



**గంట శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు, పరిగి మండలం**

రైతులకు పంట సాగు చేసుకోవడానికి వెంటనే పెట్టుబడి సాయం అందించాలి. గత ప్రభుత్వాలు ముందుగానే అందించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయపన చేయడం వల్ల రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్టుబడి సాయం విడుదల చేయాలి.

**ధరణీ పోర్టల్ ఆధారంగా..**

గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ను అనుసంధానం చేసుకొని నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. ఈ క్రమంలో సాగులో ఉన్న, సాగులో లేని భూములు, రహదారులు, ప్రాజెక్టుల్లో సేకరించిన భూములు, నాలా మార్పిడి చేయకుండా వెలసిన రియల్ ఎస్టేట్ వెంచర్లకు, భూస్వాములకు, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఎలాంటి విధివిధానాలు రూపొందించకుండానే అప్పటి ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని అమలు చేసింది. ఈ పథకం ద్వారా జిల్లాలో గతేడాది (వానాకాలం, యాసంగి) ఐదు వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. కాంగ్రెస్ పభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు పథకాన్ని సవరించి తాము ప్రకటించిన రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని భావించింది. గడిచిన యాసంగి సీజన్లో లో పాత విధానంలోనే రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించింది.

**ఈ సారి 5లక్షల97వేల ఎకరాల్లో సాగు అంచనా....**

జిల్లాలోని 20 మండలాల పరిధిలో 5లక్షల97వేల ఎకరాల్లో సుమారుగా 2లక్షల95వేల మంది రైతులు సాగుకు శ్రీకారం చట్టారు. కాగా వానాకాలం సీజ న్ ప్రారంభం కావడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. కొత్త పథకాన్ని అమలు చేస్తారా.. పాత పథకం ప్రకారమే పెట్టుబడి సాయం ఖాతాల్లో జమ చేస్తారా.. అని రైతులు చర్చించుకుంటున్నారు. దాని కంటే ముందు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆగస్టు 15వ తేదీ వరకు రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.గత నెల 21న నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ముందుగా రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి బట్టి మార్క నేతృత్వంలో రాష్ట్ర వ్యవసాయశాఖ తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘాన్ని నియమించారు. ఈ ఉప సంఘం రైతు సంఘాలు, రైతు, సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు, వివిధ నుంచి సూచనలు స్వీకరించి జూలై 15న నివేదిక అందజేశారు.ఈ నివేదికను వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఎమ్మెల్యేల అభిప్రాయాలను స్వీకరించి విధి విధానాలను ఖరారు చేయనున్నారు. కాగా పథకం అమలు చేసేందుకు 5 లేదా 10ఎకరాల వరకు పరిమితం చేసే సూచనలు కనిపిస్తున్నాయి. రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని కౌలు రైతులకు, పట్టాదారులకు తలో కొంత అందించే అవకాశం ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. విధివిధానాలను ఖరారు చేసిన తర్వాతనే ఈ సీజన్ నుంచి గానీ, వచ్చే సీజన్ నుంచి గానీ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

# ధైర్యానికి మారుపేరు తుర్రేబాజ్ ఖాన్

● తుర్రేబాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి ● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బ్రిటిష్, నిజాం సైన్యాలకు వ్యతిరేకంగా 1857 జూలై 17న తుర్రె బాజ్ ఖాన్ నాయకత్వన హైదరాబాద్ బ్రిటిష్ రెసిడెన్సి పై దాడి చేయడం జరిగింది .ఈ దాడిలో ఆనాటి తొలి స్వతంత్ర సమరయోధుడు తుర్రె బాజ్ ఖాన్ తోసహా అనేకమంది అమరత్వం పొందారు. వారిని స్మరించుకుంటూ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ మరియు భారత జాతీయ ఉద్యమం ఆధ్వర్యంలో బుధవారం కోఠి లోని మొదటి స్వాతంత్ర సమరయోధుల స్మారకార్థం నిర్మించిన స్థూపం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ... బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా భారతీయ సైనికులు ఆంగ్లేయులపై తిరుగుబాట్లు చేశారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం, ఆంగ్లేయులతో సైనిక సహకార ఒప్పందాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనితో ఆంగ్లేయుల ఆధిపత్యం నిజాం సైన్యంలో పెరిగింది. దీన్ని వ్యతిరేకిస్తూ మౌల్వి అల్లావుద్దీన్ ,తుర్రే బాజ్ ఖాన్ నాయకత్వంలో బ్రిటిష్ రెసిడెన్సి పై 500 మంది సైన్యంతో దాడి చేశారు. ఎటువంటి ఆయుధ సంపత్తి లేకున్నా ధైర్యంతో , సాహసం తో జరిపిన దాడిలో నిజాం ,బ్రిటిష్ కోట ద్వారాలను ధ్వంసం చేశారు. ఊహించని బ్రిటిష్ సైన్యం ఈ దాడిని తిప్పికొట్టేందుకు తన సైనిక బలగంతో మూకుమ్మడిగా దాడి చేసి 32 మందిని హత్య చేయడం జరిగింది. అదేవిధంగా అనేక మందిని బందీలుగా పట్టుకున్నారు. తుర్రె బాజ్ ఖాన్ నాయకత్వాన జరిగిన ఈ దాడి మొత్తం నిజాం సైన్యం లో తిరుగుబాటుదారులకు, స్వాతంత్రం కోసం పోరాటం చేయాలనుకున్న ప్రజలకు ఒక ఉత్తేజాన్ని పోరాట స్ఫూర్తిని రగిలించింది. ఇలాంటి వీరోచిత పోరాటయోధుని విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో వ్యక్తుల మధ్యన గొడవలు జరిగినప్పుడు నీవేమైన తురుమ్ ఖాన్ వా అని ప్రజలు మాట్లాడుకోవడం మనం గమనిస్తూ ఉన్నాం. ఈ విధంగా ధైర్యానికి మారుపేరుగా నిలిచిన ఖాన్ ప్రజలలో జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాడనీ చెప్పారు. భారత జాతీయ ఉద్యమ కన్వీనర్. మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... హైదరాబాద్ సంస్థానంలో మొట్టమొదటిసారిగా స్వాతంత్ర పోరాట ఆకాంక్షను రగిలించిన యోధుడు తుర్రె బాజ్ ఖాన్ అని కొనియాడారు. హైదరాబాదులో పుట్టి పెరిగిన తుర్రే భాజ్ ఖాన్ కు చరిత్రలో చాలా అన్యాయం జరిగిందని దాన్ని గుర్తించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆయన త్యాగాన్ని పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాలంటే పాఠ్యపుస్తకాలలో చరిత్రగా పెట్టాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్, నిజాం లకు వ్యతిరేకంగా సాగిన సైనిక పోరాటంలో అల్లావుద్దీన్ జీవితాంతం కఠిన కారాకార శిక్ష అనుభవించి జైల్లోనే వీరమరణం పొందాడు. బ్రిటిష్ రెసిడెన్సీ పై దాడి అనంతరం పట్టుబడి తప్పించుకుని పోయిన తుర్రే భాజ్ ఖాన్ ఆచూకీ కోసం ఆనాటి నిజాం ప్రభుత్వం ఐదువేల రూపాయల నజరానా ప్రకటించడంతో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో తూఫ్రాన్ లో ఆయనను చుట్టుముట్టి అత్యంత దారుణంగా కాల్చి చంపారు. ఆయన శవాన్ని సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ దగ్గర చెట్టుకు బహిరంగంగా వేలాడదీసి భవిష్యత్తులో ప్రజలు సంస్థానాలపై తిరుగుబాటు చేస్తే మీకు ఇలాంటి శిక్షలు పడతాయని ఒక భయకంపితమైన వాతావరణాన్ని సృష్టించారు. వేలాది మంది సైనిక బలగాలు ఉన్న ఆంగ్లేయులతో గెలువము అని తెలిసి కూడా బ్రిటిష్ పైన ఒక తిరుగుబాటు జెండా ఎగురవేసి వారికి నిద్ర పట్టకుండా చేసిన నాయకుడు ఖాన్ అని అన్నారు. చిన్న చిన్న విషయాలకి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి యువతరం తుర్రె బాజ్ ఖాన్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఎలాంటి సవాళ్ల అయినా అధిగమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ. టీ నరసింహ, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కలవేణి శంకర్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్,జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బి.వెంకటేశం,నెర్లకంటి శ్రీకాంత్ ,మామిడి చెట్ల వెంకటస్వామి ,కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్, ,చెట్టు కింది శ్రీనివాస్, గ్యార నరేష్,కిషన్ లక్ష్మి,నజీబ్, జంగయ్య,అఖిల్ కళ్యాణ్,గణేష్, కాశయ్య , అంజయ్య, అనిల్ ,నర్సింగ్ రావు, పాండు ,భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు .

# సుజుకి ఇనిషియేటివ్ నెక్స్ట్ భారత్ వెంచర్స్‌తో టీ-హబ్ భాగస్వామ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇన్నోవేషన్ని ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటైన టీ -హబ్, సుజికి ఇనిషియేటివ్ నెక్స్ట భారత్ వెంచర్స్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా టీ- హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,నెక్స్ట భారత్ వెంచర్స్ ఏ సుజికీ ఇనిషియేటివ్తో మా భాగస్వామ్యం ద్వారా సాంకేతికత, డిజైన్ యొక్క సినర్జిస్టిక్ కలయికను ప్రభావితం చేస్తూ భారతదేశంలో విస్తృఎత సవాళ్లను పరిష్కరించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ భాగస్వామ్యం టీ హబ్ నెక్స్ట భారత్ వెంచర్స్ నుంచి మార్గదర్శకత్వం మార్గదర్శకత్వంతో స్వదేశీ టెక్నాలజీ స్టార్టప్లను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా స్కేల్ చేయడానికి భారతీయ పారిశ్రామికవేత్తలకు శక్తినిస్తుందని తెలిపారు. నెక్స్ట భారత్ వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ విపుల్ నాథ్ జిందాల్,సుజుకి మోటార్ కార్పొరేషన్ నుండి రోనిత్ కుమార్, ప్రత్యూష తమ్మినేని, నెక్స్ట భారత్ వెంచర్స్ నుండి సచిన్ అహుజా సమక్షం లో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. టి-హబ్ నుంచి సుజిత్ జాగీఆర్థర్,అవినాష్ కేదారి, టి-హబ్లో ఇన్నోవేషన్ కన్సల్టెంట్ సుశోవన్ ఛటర్జీ హాజరయ్యారు. నెక్స్ట భారత్ వెంచర్స్ సిఈఓ ,మేనేజింగ్ డైరెక్టర్ విపుల్ నాథ్ జిందాల్ ఇలా వ్యాఖ్యానించారు, మేము లోతైన కమ్యూనిటీ- ఆధారితమైన ఇంపాక్ట్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ ఎకోసిస్టమ్ను పెంపొందించడానికి ఈ ప్రయాణాన్ని ప్రారంభి ంచామని తెలిపారు. పర్యావరణ వ్యవస్థ లోని వాటాదారులతో సన్నిహితంగా సహకరిం చడం, సమ్మేళన సినర్జీలను నిర్మించడం మా దీర్ఘకాలిక ఆశయమన్నారు. టి-హబ్తో మా భాగస్వామ్యం టీ-హబ్ నెక్స్ట భారత్ పర్యావరణ వ్యవస్థలకు యాక్సెస్తో ఇంపాక్ట్ ఎంటర్ప్రెన్యూర్ లను శక్తివంతం చేస్తుంది ఔత్సాహికలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సహకారం టీ -హబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభావవంతమైన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి, సాధికారతకు అందించేందుకు మద్దతు ఇవ్వనుంది. ఈ నెక్స్ట భారత్ వెంచర్స్ అనేది సుజుకి మోటార్ కార్పొరేషన్ నుంచి గ్రామీణ భారతదేశానికి అభివృఎద్ధి కోసం ఏర్పాటు చేయబడింది. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృఎతమైన నెట్వర్క్ను సృఎష్టించేందుకు టీ -హబ్ కి తోడుగా నెక్స్ట భారత్ వెంచర్స్ కీలకపాత్ర పోషించనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా,టీ - హబ్ దాని నైపుణ్యం,నెట్వర్క్ను నెక్స్ట భారత్ వెంచర్స్ పరిధిని దాని ప్రభావాన్ని జాయింట్ ఈవెంట్లు, వరాప్లు,మెంటర్షిప్ తో గ్రామీణ ప్రోగ్రామ్ లను బలోపేతం చేయనున్నారు. గ్రామీణ భారతీయ మార్కెట్ కోసం ప్రత్యేకంగా నాయకత్వ నైపుణ్యాల తో పారిశ్రామిక వేత్తలను సన్నద్ధం చేయడం, మరింత సమగ్రమైన ఆవిష్కరణ, భారతదేశంలోని గ్రామీణ అనధికారిక రంగాలపై ప్రభావం చూపడానికి కట్టుబడి ఉంది. ప్రారంభ దశలో ఉన్న ఔత్సాహికుల కోసం 4-నెలల ఇమ్మర్సివ్ నెక్స్ట భారత్ రెసిడెన్సీ ప్రోగ్రామ్ను ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ అప్లికేషన్లు జూలై 31, 2024 వరకు స్వీకరిస్తారు. ఈ ప్రోగ్రామ్ అక్టోబర్ 14, 2024 నుంచి ప్రారంభమవుతుంది. వాట్సాప్ ద్వారా అప్లికేషన్ ప్రాసెస్, వేగంగా రెండు వారాల సమీక్ష వ్యవధితో విస్తృఎత భాగస్వామ్యాన్ని నిర్ధారిస్తుంది. ఈ కార్యక్రమం పరిశ్రమ ప్రముఖులచే విస్తృఎతమైన మెంటర్షిప్ సెషన్లను కలిగి ఉంది. ఎంచుకున్న స్టార్టప్ల కోసం రూ .1 కోటి నుండి 5 కోట్ల వరకు ఈక్విటీ పెట్టుబడులను అందిస్తుంది.

# బాల మయూరాల నాట్యం అదుర్స్



శ్రీ మయూరి సంస్థ ఆధ్వర్యంలోరవీంద్ర భారతి లో గురూపూజోత్సవం నిర్వహించారు.డైరెక్టర్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది. డాక్టర్ వకుళా భరణం క్రి ష్ణ మోహన్ రావు బీసీ కమీషన్ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. నస్రీన్ ఖాన్ ఎస్పీ భారతి రాందాస్ రాగిణి తదితరులు అతిధులుగా హాజరయ్యారు.నందిత రాజనాల ను సత్కరించారు.బాలల నాట్యాలు అలరించాయి **:ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్**



సరూర్ నగర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి ,సెక్టర్ 3 ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గంగాధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, శ్రీనాథ్, రాజు నరేందర్ లు... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# హిందూ ముస్లింల సామరస్యానికి ప్రతీక మొహర్రం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు బుధవారం హిమాయత్ నగర్ డివిజన్లోని పలు దర్గాలను, మసీదులను సందర్శించారు. ఓల్డ్ కమలా బస్తీలోని ముస్లిం సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్పొరేటర్ దంపతులు హాజరై తమ భక్తిని, విశ్వాసాన్ని చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ ,ముస్లింల సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ అన్నారు. అమర వీరులను స్మరించుకునే దినోత్సవంగా ఈ పవిత్ర దినాన్ని భావిస్తారని అన్నారు. నిజాం పాలించిన ప్రాంతాల్లో ఈ పండుగను అన్ని వర్గాల వారు భక్తితో జరుపుకుంటారని అన్నారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాన్ని మొహర్రంగా కీర్తిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మొహర్రం పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాకీ, హుస్సేన్ ,సాయి ,అశ్విన్, సంతోష్ ,అర్బాజ్ ,అమీర్ ,ఎజాజ్ ,ఫర్హాన్, అభిబ్ ఉమర్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బొర్రా గ్యానేశ్వర్ ముదిరాజ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు మరియు ఖైరతాబాద్ ముదిరాజ్ సంగం యువజన నాయకులు రాజశేఖర్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్.
**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

# ప్రతి ఒక్కరూ అన్యాయాన్ని ఎదిరించాలి

- లేనివారికి సాయం చేసే గుణం అలవర్చుకోవాలి
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే హనుమంతు ముదిరాజ్



పరిగిలో పండుగల సాయన్న విగ్రహానికి నివాళ్ళు అర్పిస్తున్న నాయకులు

పరిగి మేజర్ న్యూస్ (జూలై 17)ః ప్రతి ఒక్కరూ అన్యాయాన్ని ఎదిరించాలి, లేని వారికి సాయం చేసే గుణం అలవర్చుకోవాలి...ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే హనుమంతు ముదిరాజ్ అన్నారు. బుధవారం రోజు రాబిన్ హుడ్ స్వర్గీయ పండుగల సాయన్న జయంతి వేడుకలు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా పరిగి పట్టణంలో స్వర్గీయ పండుగల సాయన్న విగ్రహం వద్ద జయంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ.... పండుగల సాయన్న ఆశయాలు అన్యాయాన్ని ఎదిరించాలని అదేవిధంగా పేదవారికి సహాయం చేయాలని వెనుకబడి ఉన్నవారికి వెన్ను తట్టి లేపాలని ఆయన ఆశ ఆకాంక్షించేవారని, వాటి గురించి పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన ఘనత పండుగల సాదయన్నది అని పేర్కొన్నారు. పెత్తందారులతో భూస్వాములతో, అన్యాయం చేస్తున్న వారిని ఎదిరించి లేనివారికి పంచిపెట్టి ప్రతి పల్లెలో పండుగ వాతావరణం నెలకొల్పేవారని ఆయన ఏ ఊర్లకు వెళ్లిన ఆ ఊర్లో పండుగలా ప్రజలు జరుపుకునే వారనిఅందరి మనసులను దోచుకున్నారని అటువంటి నిస్వార్థమైనటువంటి పండుగలా సాయన్న కుట్రపూరితంగా వధించారని అందువలన ఆయన ఒక ఆశలను సాధించుటకు ప్రతి ఒక్కరు పూనుకోవాలన్నారు. అందువల్ల రాజకీయంగా ఆర్థికంగా ప్రతి ఒక్కరు ఎదగాలని అప్పుడే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ఆదిశగా ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల ఎదుగుదలకై ప్రతి ఒక్కరూ పార్టీలకు, కులాలకు అతీతంగా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షులు రామస్వామి ముదిరాజ్, డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్, ఎంఈఓ హరిచందర్, అడ్వకేట్ ఆనంద్ గౌడ్, పరిగి టౌన్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ , సిపిఎం వెంకటయ్య, టిఆర్ఎస్ నాయకులు రామన్న మాదిగ, పరిగి కౌన్సిలర్ శ్రీనివాస్ పవర్, పీడీ హనుమంతు ముదిరాజ్, పరిగి నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బుచ్చన్న ముదిరాజ్, బట్టల నరసింహులు ముదిరాజ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గనమని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులకు కోళ్ల యాదయ్య, జగన్ సెట్,శివకుమార్, రామకృష్ణ, బాలు,కోదండ రెడ్డి, శ్రీకాంత్, రమేష్, ముకుంద శేఖర్, అడ్వకేట్ శ్రీశైలం,ముకుంద నాగేష్, బాబన్న తదితరులు పాల్గొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

# నేడు రైతు వేదికల్లో రుణమాఫీపై రైతులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

- వ్యవసాయ శాఖ కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 17): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీపై గురువారం రైతు వేదికల్లో రైతుల తో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నట్లు వ్యవసాయ శాఖ కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలోని బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కొడంగల్, మండలాల పరిధిలోని రైతు వేదికల్లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని తెలిపారు. దౌల్తాబాద్ మండల రైతులు బాలంపేట, బొంరాస్‌పేట్ మండల రైతులు బొంరా స్‌పేట, కొడంగల్ మండల రైతులు పర్సాపూర్ గ్రామ రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### ఎంపీ ఈటెలను కలిసి ఆశీర్వాదం తీసుకున్న విక్రాంత్‌రెడ్డి



విక్రాంత్‌రెడ్డి చేత కేక్‌కట్ చేయిస్తున్న నాయకులు, అభిమానులు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 17): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిజెపి యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని కేవీఆర్‌ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ వేడుకలో మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, నాయకులు గొంగళ్ల బాలేష్ కురుమ, సత్యనారాయణ, బిజెపి శ్రేణులు, టీం కేవీఆర్, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కొమ్మిడి విక్రాంత్‌రెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు విక్రాంత్‌రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఎంపీ ఈటెల విక్రాంత్‌రెడ్డికి శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొని విక్రాంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



విక్రాంత్ రెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీ ఈటెల

# సమాజ సేవ పౌరులుగా గుర్తింపు పొందాలి

- అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలచంద్ర
- ఎస్ఎల్‌బిలో జూనియర్ కళాశాల డార్మెటరీ హాల్ ప్రారంభం
- దాతలకు ఘన స్వాగతం, అలరించిన ఎస్ఎల్బీ విద్యార్థినిలు

వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 17)ః విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని గొప్ప స్థాయికి ఎదిగి సమాజసేవ పౌరులుగా కీర్తి పొందాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలచంద్ర అన్నారు. అభయ ఫౌండేషన్ అలాగే తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన సంగం లక్ష్మీబాయి గురుకుల బాలికల కళాశాల డార్మెట్రిహాలు ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అభయ ఫౌండేషన్ అలాగే దాతలు రీగల్ రీగల్ రెక్స్ నార్డ్ ప్రతినిధులు అనిర్ధా పాటిల్, విజయ్ కుమార్ లకు ఘనంగా స్వాగతం పలికారు. అభయ ఫౌండేషన్, రీగల్ రెక్స్ నార్డ్ మరియు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రూ. 35 లక్షలతో నిర్మించిన డార్మెట్రిహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దాతలు అభయ ఫౌండేషన్ వారు విద్యార్థినిలకు చదువు ప్రాధాన్యతను సమాజ సేవ గురించి ఆసక్తికరంగా వివరించారు. సమాజంలో అత్యవసరం ఉన్న వారికి సేవలు అందించాలని, జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని, దుర్వ్యసనాలకు దూరంగా జీవించాలని తెలియజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన కళారూపాలు ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. డార్మెట్రిహాలు నిర్మించడం పట్ల తమకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపిశెట్టి రమణమ్మ, విద్యార్థినిలు, సిబ్బంది అభయ ఫౌండేషన్, రీగల్ రెక్స్ నార్డ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ రమణమ్మను దాతలు, సొసైటీ వారు అభినందించారు. మరిన్ని సేవాకర కార్యక్రమాలకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కళాశాల ప్రిన్సిపల్ సురభి చైతన్య, పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



హాల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం.

# విశ్రాంత ఉపాధ్యాయుల కుటుంబాలకు అండగా పిఆర్‌టియు టిజి సంఘం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 17)ః విశ్రాంత ఉపాధ్యాయుల కుటుంబాలకు అండగా పి ఆర్ టి యు తెలంగాణ సంఘం ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని మేడిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల మరణించిన సేతురామ్ కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పి ఆర్ టి యు టిజి సంఘ సంక్షేమ నిధి నుంచి లక్ష రూపాయలు చెక్ ను రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరేల్లి కమలాకర్ రావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పింగలి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ... సేతురామ్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన ప్రయోజనాలు అన్ని అందే విధంగా పి ఆర్ టి యు టిజి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం దురదృష్టవశాత్తు మరణించిన 43 కుటుంబాలకు లక్ష చొప్పున 43 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరేల్లి కమలాకర్ రావు మాట్లాడుతూ... పిఆర్టియు తెలంగాణ సంఘం ఎల్లప్పుడు సమస్యల సాధనలో ముందుంటుందని, అదే విధంగా ఉపాధ్యాయుల కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, మేడిపల్లి అధ్యక్షులు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ప్రాంతంలో ఘనంగా జరుపుకున్న మొహారం పండగ వేడుకలు

### ఆటపాటలతో హోరెత్తిన పీర్ల పండగ



తాండూరు మేజర్ న్యూస్ (జులై 17)ః తాండూరు పట్టణం తోపాటు ఈ నియోజకవర్గంలో మొహారం పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ మొహారం వేడుకల చివరి రోజైన బుధవారం నాడు ఎక్కడ చూసినా అత్యంత భక్తితో వేడుకలు జరుపుకున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా హిందు,ముస్లిం లు కలిసి జరుపుకునే మొహారం వేడుకలను హోరెతించారు. రెండు రోజుల పాటు అనగా మంగళవారం,బుధవారం నాడు ఈ పీర్ల పండగ సందడి ఘనంగా జరిగింది. ఎక్కడ చూసినా ఆటపాటలతో డప్పు వాయిద్యాలతో అలై-బలై అంటూ నృత్యాలు చేశారు.దాదాపుగా తొమ్మిది రోజుల పాటు పీర్లకు పూజలు నిర్వహించి శహదత్ ఉత్సవాలతో పండగకు ముగింపు పలికారు.తాండూరు పట్టణం తోపాటు ఈ సెగ్మెంట్ లోని తాండూరు, బషీరాబాద్, యాలాల్,పెద్దేముల్, కోట్ పల్లి ప్రాంతాలలో ఈ పండగను ఘనంగా నిర్వహిస్తారు.ఒక రకంగా చెప్పాలంటే హిందువులే ఎక్కువగా ఈ పండగ వేడుకల్లో పాల్గొంటారు. ఈ ఆనవాయితీ కొన్నేళ్ల నుంచి వస్తుంది.ప్రతిఒక్కరు ఐక్యమత్యంగా ఉండి ఈ పండగను జరుపుకున్నారు.

# టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ మేడ్చల్ జిల్లా కన్వీనర్‌గా మేకల దాస్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 17):
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ మేడ్చల్ జిల్లా కన్వీనర్‌గా ఘట్‌కేసర్‌కు చెందిన మేకల దాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ నియామక పు పత్రాన్ని జారీ చేసి మేకల దాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మేకల దాస్ మాట్లాడుతూ తనకు పదవిని అప్పగించిన సీఎం, డిప్యూటి సీఎం, ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర, జిల్లా చైర్మన్‌లు, ఇతర పెద్దలకు, తనకి పదవి దక్కించడానికి కృషి చేసిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన పదవిని సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా పీర్ల పండుగ



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జులై 17)ః తాండూరు మండల పరిధిలోని గ్రామాలలో ధూంధాంగా జరుపుకునే అతి పెద్ద పండుగ పీర్ల పండుగ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను హిందూ, ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఇంత ఘనంగా జరుపుకునే మోహర్రం పండుగ తాండూర్ రమండలంలోని గౌతాపూర్,చెంగోల్, పర్వతాపూర్ ఉదండాపూర్, అల్లాపూర్ చంద్రవంచా చిట్టి ఘనపూర్ కరెంట్ కోట్ మల్కాపూర్ బెల్కాపూర్ కొత్తలాపూర్ జనుగుర్తి సంకరేట్పల్లి ఉ దండాపూర్, మైసమ్మ తాండ సంకిరెడ్డిపల్లి తండా,లో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ గ్రామలలో ఇంత వైభవంగా నిర్వహించే పండుగను చూడడానికి చుట్టు పక్కల గ్రామస్తులకే కాకుండా బంధువులు సైతం పెద్దగా వస్తుంటారు. దీంతో గ్రామంలో వారం రోజుల పాటు పండుగ వాతా వరణం నెలకొంటుంది బుధవారం తెల్లవారుజామున అసన్, హుస్సేన్‌సాబ్‌ల సవారిని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీర్లను గ్రామంలో ఊరే గించారు. భక్తులు దట్టీలు, పూలు, మాలీజా సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాల్లో అలయ్ ముందు డప్పు వాయిద్యాలతో చేసిన అలైబలై ఆట, పాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఐదు రోజుల పాటు ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ గ్రామం సుఖసంతోషాలతో ఉండే విధంగా భగవంతుని వేడుకున్నారు అల్లను వేడుకొన్నారు పీర్లకు షహదత్ ఉత్సవాలతో పండగకు ముగింపు పలికారు. ప్రతీ సంవత్సరం వీరి త్యాగాన్ని స్మరిస్తూ మొహర్రం అల్విదాను పలికి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఉత్సవాలలో మండలంలోని వివిధ గ్రామాల హిందూ ముస్లింలు పాల్గొని మతసామరస్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్‌లో పీర్లపండుగను ఘనంగా జరుపుకుంటున్న గ్రామస్తులు.

## ఘనంగా పండుగల సాయన్న జయంతి



పండుగల సాయన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 17): తెలంగాణ రాబిన్‌హుడ్, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు పండుగల సాయన్న ముదిరాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. బుధవారం కొడంగల్ ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పండుగల సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాలమూర్ ముద్దుబిడ్డ పండుగల సాయన్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదలను ఆదుకునే మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, తాలూకా యువజన సంఘం అధ్యక్షుడు బాల్‌రాజ్, ట్రెజరర్ డివి.నరేశ్‌రాజ్, ముదిరాజ్, మత్స్యసహకార సంఘం నాయకులు అనంతయ్య, కురుమయ్య, బాలయ్య, బైండ్ల ఆనంద్, వెంకటయ్య, మొగులయ్య, సాయిలు, పెద్దమ్మతల్లి యువసేన సురేశ్, భాను, శ్రీను, కాశప్ప, శేఖర్, నవీన్, మహేశ్, రాకేశ్, ఆనంద్, మోహన్, రమేశ్, వెంకటరమణ, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

● సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జులై 17)ః జమ్ము కాశ్మీర్,పాకిస్తాన్ సరిహద్దుల్లో నిన్న జరిగిన ఉగ్రవాద దాడి లో అమరులైన వీర జవాన్లకు గురువారం రాత్రి దోమ మండల కేంద్రంలో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సోల్జర్ రాకొండ గురునాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దోమ మండల మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం అన్ని చర్యలు తీసుకోవాలని అమరుల కుటుంబం కు అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్యగౌడ్, వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ దేశానికి కాపలా కాస్తున్న సైనికుల కు అన్ని రకాల క్షేమము ఉండేలా ప్రభుత్వాలు చూడాలన్నారు. దోమ ఆటో స్టాండ్ చౌరస్తా వద్ద కొవ్వత్తులతో మౌనం పాటించి జై జవాన్ అంటూ నినాదాలు చేశారు.

## నేడు రైతు వేదికల వద్ద సంబరాలు

● రైతులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్



పూడూర్ మేజర్ న్యూస్ (జులై 17)ః కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంట రుణాలు చేసి మాట నిలబెట్టుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు మండల కేంద్రంలోని రైతు వేదికల వద్ద రైతు రుణమాఫీ సంబరాలు, సీఎం రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు రుణమాఫీ,రైతు భరోసా పథకాలు రైతులకు ఎంతో మేలు జరుగుతుం దన్నారు. గ్రామాలలో రైతు రుణమాఫీతో రైతు కుటుంబాలు సంబరాలు చేసుకుంటున్నా యని అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 4 లక్షల 51 వేయి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్



మోమిన్‌పేట్ మేజర్ న్యూస్ (జూలై 17)ః మోమిన్ పేట్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనులబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులుమోమిన్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో అనారోగ్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరేవారికి చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనుపంపిణీ చేయడం జరిగింది. 11 మంది లబ్ధి దారులకు రూ. 451000ను చెక్కుల రూపంలో అందచే శారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదవారికి వరం అని తెలుపుతూ లబ్ధి దారులను అభినందించారు. ఈ కార్ర్యమంలో సీనియర్ నాయకులు నరోతంరెడ్డి, సుభాష్ గౌడ్, మానెయ్య, ఏజాజ్, బాగ్దాద్, సురేందర్ ,హెరాజ్ ,బాలరెడ్డి , పోచయ్య, రవి,నర్సింలు, హాజి, తాజ్, మోసిన్,బాబా, విఠల్ రెడ్డి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక దగ్గర రుణమాఫీ సంబరాలు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 17)ః నేడు దోమ మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర రైతు రుణమాఫీకి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు లక్ష రూపాయల రుణాన్ని అదేవిధంగా ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీని మాఫీ చేస్తున్న శుభ తరుణంలో వివిధ గ్రామాల రైతులు రైతు సోదరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,దోమ రైతు వేదిక దగ్గర పెద్ద సంఖ్యలో సంబరాల్లో పాల్గొనాలని సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం తర్వాత సంబరాలు జరుపుకోవడం జరుగుతుందిఅన్ని దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుమాలి విజయ్ కుమార్ రెడ్డితెలియజేశారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం

● కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మీ కాశయ్య



పీర్లను దర్శించుకున్న కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మీ కాశయ్య.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 17) : త్యాగ నిరతికి, అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని పోచారం మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి కాశయ్య అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లో మొహరం పర్వదినం సందర్భంగా బుధవారం పీర్ల కొట్టం వద్ద పీర్లను దర్శించుకొని ప్రత్యే ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగానికి మొహర్రం ప్రతీకగా నిలుస్తుందని తెలపారు. తెలంగాణ గ్రామాల్లో హిందూ, ముస్లింలు కలిసి పీర్ల ఊరేగింపు నిర్వహిస్తారని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల మద్య సఖ్యతకు, ఐక్యతకు వారధిగా మొహరం నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో పీర్లను డప్పు వాయిధ్యాలతో ఊరేగింపు చేశారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు



కొడంగల్‌లో పీర్ల ఊరేగింపు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 17 ): మొహర్రం సందర్భంగా కొడంగల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పీర్లను గ్రామాల్లో ఊరేగించి ఉత్సవాలను జరుపుకోగా కులమతాలకతీతంగా అందరూ పాల్గొని ప్రార్ధనలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం చావిడిల్లో ప్రతిష్టించిన పీర్లను అలంకరించి భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. మహిళలు ఆటాపాటలతో బొడ్డెమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడుతో ఆడిపాడిన ఆలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. పీర్లను గ్రామాల్లో ఊరేగించి నిమజ్జనానికి సమీప చెరువులకు తరలించారు. పీర్ల ఊరేగింపులో యువకులు, మహిళలు ఆటాపాటలతో అలరించారు.



పర్సాపూర్‌లో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్



కొడంగల్ మండలంలో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

# అక్రమ రోడ్డు నిర్మాణంలో రెవెన్యూ అధికారుల వాటా ఎంత?

- రియల్ వ్యాపారులతో పెద్దేముల్ రెవెన్యూ అధికారులు చేతులు కలిపారా...?
- అక్రమ రోడ్డును తొలగించేందుకు జంకుతున్న తహసీల్దార్
- ఉన్నతాధికారులు స్పందించిన ప్రభుత్వ భూమిలో వేసిన రోడ్డును తొలగించాలంటున్న గ్రామస్థులు



ప్రభుత్వ భూమిలో వేసిన రోడ్డు ఇదే..

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై17)ః పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారులో సర్వే 178 ప్రభుత్వ భూమిలో ఎవరి అనుమతులు లేకుండా... ప్రభుత్వ భూమిలో నుండి మట్టిని తవ్వి... ప్రభుత్వ భూమిలోనే రోడ్డును వేశారు. ఈ రోడ్డును ఆనుకొనే రియల్ వ్యాపారులు కొన్న పట్టా భూమి ఉంది. ఇటు రెవిన్యూ, అటు మైనింగ్ అధికారుల దగ్గర ఎలాంటి అనుమతి లేనిదే అక్రమంగా రోడ్డును వేశారు. ఈ రోడ్డును వేయటంతో ఆ రియల్ వ్యాపారులు కొన్న పట్టా భూమికి లక్షల్లో డిమాండ్ పెరిగింది. అయినా కానీ ప్రభుత్వ రెవెన్యూ అధికారులు మాత్రం రోడ్డును తొలగించ లేకపోయారు. మండల తహశీల్దార్ కిషన్ స్వయంగా వెళ్లి తూ తూ మంత్రంగా రోడ్డును తొలగించినట్టు ఫోటోలు దిగడం తప్ప, పూర్తిగా రోడ్డును తొలగించలేకపోయారు. దీంతో ఆ రియల్ వ్యాపారులు మరింత రెచ్చిపోయి. మేము అందరికీ వాటా ఇచ్చాం మేము వేసిన రోడ్డును తొలగించడం ఎవరివల్ల కాదు అని,బహటంగానే చెపుతున్నారు. ఇంతకీ ఆ రోడ్డును తొలగించడంలో రెవెన్యూ అధికారులు అంత ఉదాసీనత ఎందుకు చూపుతున్నారో..? మరి ఆ రియల్ వ్యాపారులు అన్నట్టుగా అధికారులకు ఆ రోడ్డు నిర్మాణంలో వాటా ఏమైనా ఉందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అక్రమంగా రోడ్డును నిర్మించిన వారిపై, వారికి సహకరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.



తూతూ మంత్రంగా పైపైగా తవ్విన రోడ్డు.

# డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సిహెచ్ఓ చంద్ర ప్రకాష్



ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న సిహెచ్ఓ.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 17)ఃడెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన అమ్మాయి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తగు జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. మంగళవారం రక్త నమూనాలు తీసుకువెళ్లి పరీక్షించగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకన్న వెంకన్న, మనీష్ ఉన్నారు.

# ఘనంగా సామాజిక బహుజన ఉద్యమ నేత పండుగ సాయన్న జయంతి వేడుకలు



పండుగ సాయన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు.

కుల్కచర్ల,మేజర్ న్యూస్(జూలై17):బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు పండుగల సాయన్న అని, అలాంటి మహనీయుని అడుగుజాడల్లో నడవవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. పండుగల సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ....పండుగ సాయన్న పేద ప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా తెలంగాణ రాబిన్‌హుడ్ గా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు అన్నారు. ప్రజలను దోసుకుంటున్న దొరల దేశముక్ ల,సంపన్నుల ఆస్తులను పేదలకు పంచి పెట్టడమేకాకుండా ఆనాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి వారిని ఎదిరించి సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించాడన్నారు. ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణం,పటేళ్లు భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారని వారు తెలిపారు. బీసీ వర్గాలు జనాభా ప్రాతిపదికన విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలను సాధించుటకు ఓటుతో రాజ్యాధికార సాధనకి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు చంద్రలింగం, సహకార సంఘం చైర్మన్ అంజిలయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీను,కర్ణయ్య,లాలు,విజయ్, నరసింహులు, ఆంజనేయులు, సంతోష్ గౌడ్, ఆంజనేయులు, యాదయ్య,రాజు,చిన్న మల్కయ్య, లక్ష్మయ్య, నర్సింలు,యాదయ్య, చెన్నయ్య, సర్వేశం, రామయ్య, కనకయ్య, ఆదిత్య, రమేష్,బాలు,ఆంజనేయులు, వెంకటేష్, తిరుపతి, అనిల్, చందు, లక్ష్మయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# దైవభక్తితో మానసిక ప్రశాంతత లభిస్తుంది

- రైస్ మిల్లుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొలుసాని శ్రీధర్ రెడ్డి



పాదయాత్ర ప్రారంభిస్తున్న రైస్ మిల్లుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శిబొలుసాని శ్రీధర్ రెడ్డి.

క్కుల్కచర్ల, మేజర్ న్యూస్(జూలై17): దైవభక్తితో మానసిక ప్రశాంత లభిస్తుందని రైస్ మిల్లుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి అన్నారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని మండల పరిధిలోని గ్రామాల నుండి దోమ మండలంలోని మైలారం గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్ర ను ఆయన ప్రారంభించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... యువత భక్తి భావంతో మానసిక ప్రశాంత పొందాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో పయనిస్తూ ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో ప్రజలకు ఎంతో మేలు

- కౌన్సిలర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి
- లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన సుధాకర్ రెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న సుధాకర్ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై17)ఃసీఎంఆర్ఎఫ్‌తో ప్రజలకు ఎంతో మేలు చేకురుతుందని కౌన్సిలర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు (సీఎంఆర్ ఎఫ్) చెక్కులను పంపిణి చేశారు. పట్టణంలో వివిధ వార్డులకు సంబందించిన 8 చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పట్టణ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు యాదగిరి,గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగల సాయన్న జయంతి వేడుకలు



జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 17)ః పేదలపెన్నిధి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ముదిరాజ్ ముద్దుబిడ్డ రాబిన్ హుడ్ పండుగల సాయన్న పుట్టిన సందర్భంగా బుధవారం దోమ మండల కేంద్రంలో మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగ పుట్టిన రోజు వేడుక నిర్వహించడం జరిగింది. ర జా కార్ల రాజ్యంలో ఉన్నోళ్ళ దగ్గర దోచుకొని లేనివారికి పంచిపెట్టిన మహానుభావుడు అని తెలిపారు. కావున అందరూ కూడా పండుగల సాయన్నను ఆదర్శంగా తీసుకొని ముదిరాజ్‌లు అందరూ కూడా ఏకతాటిపై ఉంది పండుగల సాయన్న అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు మరియు బోయిని లక్ష్మయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్ , చందు ముదిరాజ్ సంజీవ్ కుమార్ ముదిరాజ్, అనంతయ్య ముదిరాజ్, గోవర్ధన్ ముదిరాజ్, చంద్ర శేఖర్ ముదిరాజ్, రాము ముదిరాజ్, యాదయ్య ముదిరాజ్, సంజీవ్ ముదిరాజ్, శ్రీనివాస్ గణేశ్. వెంకట్రాములు, బుగ్గయ్య ,నరసింహులు జనార్ధన్ ,అంజలయ్య ముదిరాజ్ వివిధ గ్రామాల అధ్యక్షులు ముదిరాజ్ సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

# అనంతుని సన్నిదిలో బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్



అనంతుని సన్నిదిలో శుభప్రద్,తదితరులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై17)ఃతొలి ఏకాదశి సంధర్భంగా బుధవారం నాడు అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామిని రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్,విడిడిఎఫ్ అధ్యక్షులు శ్రీనివాస్, కేదార్నాథ్,రాజమల్లు తదితరులు దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని,వికారాబాద్ జిల్లా ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించారు. ఈ సంధర్భంగా అనంత పద్మనాభ స్వామి ఫౌండర్ ట్రస్ట్ చైర్మెన్ పద్మనాభం శుభప్రద్ పటేల్,శ్రీనివాస్ లకు ఆశీర్వచనం అందజేసి సన్మానించారు.

# రసరమ్యం కాకతీయం



ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్: తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రతిబింబించే కాకతీయం నృత్య రూపకం మూడవ భాగం విశేషంగా ఆకర్షించి ఆలోచనలు రేకెత్తించింది. ప్రముఖ నర్తకీమణి, నాట్య గురు పద్మశ్రీ డాక్టర్ పద్మజారెడ్డి బృందం ప్రదర్శించిన ఈ నృత్య రూపకం 12వ శతాబ్దం నాటి కాకతీయుల కళా వైభవం, ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాల తెలంగాణీయం ఉట్టిపడింది. గతం లో ప్రదర్శించిన రెండు భాగాలు ఎలా ఆకట్టుకున్నాయో అంతకు మించి మూడవ భాగం ప్రత్యేకత సంతరి ంచుకుంది. బుధవారం రవీంద్రభారతిలో ప్రణవ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డా. పద్మజా రెడ్డి నృత్య దర్శకత్వంలో కాకతీయం పార్ట్ నృత్య రూపకం రమణీయంగా ప్రదర్శించారు. రుద్రమదేవి మేనమామ జాయప సేనాని రచన నృత్త రత్నావళి ఆధారంగా పరిశోధకులు దివంగత డా. పప్పు వేణుగోపాలరావు కాకతీయం నృత్య రూపకం రచించారు. ఈ నృత్య రూపకం అద్భుతం అని, ఇది తెలంగాణ కే నృత్య మణిహారం అని పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అభివర్ణించారు. కాకతీయుల చరిత్ర నాటి జానపద సాంప్రదాయ కళలన్నిటితో ఈ నృత్య రూపకం కళ్ళకు కట్టింది. రుద్రమదేవి పరాక్రమం, యుద్ధానికి సన్నద్ధమయ్యే ముందు ప్రేరణ కోసం పొందే పేరిణితో పాటు భ్రమరి, కందుకం, లాస్యాంగం, గొండుక, చరణ, కోలాటం, శివుడికి అత్యంత ఇష్టమైన శివ ప్రియం, రసకం తదితర ప్రాచీన నృత్యాల సమ్మేళనంతో రమణీయంగా రసజ్ఞ మనోహరంగా కనువిందు చేసింది. బంతులాటను సైతం కర్ణాలతో ప్రదర్శించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. శివోహం వీరభద్రదాయ శివ తాండవం హైలెట్ గా నిలిచింది. మూడు పార్టులలోని నృత్య ప్రక్రియలను కలిపి జయ జయహే తెలంగాణ గీతానికి నృత్య ప్రదర్శనతో గొప్ప ముగింపునిచ్చారు. జై తెలంగాణ, జై జై తెలంగాణ తో ఆడిటోరియం మార్మోగిపోయింది. ప్రధాన రుద్రమదేవి పాత్ర పోషించిన నాట్య గురు డా. పద్మజా రెడ్డి ని ఘనంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఘనంగా సత్కరించారు. నృత్యకళాకారులను అభిన ందించారు. కాకతీయం నృత్యరూపకంతో తెలంగాణ కళా వైభవం కనిపిస్తోందని, తెలంగాణతో పాటు అన్ని రాష్ట్రాలు, దేశాల్లోను ప్రదర్శించాలని, ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. తెలంగాణకు గొప్ప ఖ్యాతి తెచ్చిన కాకతీయుల చరిత్ర చాలా గొప్పదని, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప గుడి తో పాటు అనేక దేవాలయాలు, చెరువులు నిర్మించారని గుర్తు చేశారు. కాకతీయం నృత్యాన్ని తెలంగాణ నృత్యం గా గుర్తింపు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి తో చర్చించి కమిటీ ఏర్పాటు చేసి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. సభలో ముఖ్యమంత్రి ఓఎస్డి వేముల శ్రీనివాసులు, కళ పత్రిక సంపాదకులు డా. మహ్మద్ రఫీ, జి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. పద్మశ్రీ డా. యెల్లా వెంకటేశ్వరరావు అద్భుతంగా సంగీత దర్శకత్వం వహించారు. రేణుకా ప్రసాద్ నట్టువాంగం చేయగా, జ్ఞానప్రసూన నరేష్ గాత్రం రసరమ్యంగా సాగింది. మృదంగంతో బి. గణేష్ రావు, వయొలిన్ తో అనిల్ కుమార్, వేణువుతో ఉమా వెంకటేశ్వర్లు, పెర్కొషన్స్ తో శ్రీధరాచార్య వాద్య సహకారం అందించారు.

## విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

కాప్రా, మేజర్ న్యూస్. అద్దె భవనంలో నడుస్తున్న గురుకుల హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. కార్తీక్, రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యారంగాన్ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ చేసి సమస్యల పరిష్కరించాలని కోరారు, జిల్లాలో గురుకుల హాస్టల్స్ అద్దె భవనంలో అరకొర వసతులతో విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, అరుణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్జీఓస్ కాలనీ గణేష్ దేవాలయంలో ఆకట్టుకున్న నాటక ప్రదర్శన

### కళాకారులను సత్కరించిన పి.వి.కె సోమయాజులు



వనస్థలిపుర ం,మేజర్‌న్యూస్ఃదక్షిణాయణ పుణ్య కాలం ప్రవేశం, నిరవధిక శ్రీ లలితా సహస్రనామ పారాయణ ముగింపు సందర్భంగా కళాతపస్వి స్వర్గీయ ఆంధ్ర సాంబమూర్తి కళా సమితి, శ్రీ గణేష్ దేవాలయం ఎన్జీఓస్‌కాలనీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16 వతేదీ సాయంత్రం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయం వేదికపై శ్రీ కృష్ణ రాయబారం (ఉపప్లావ్య ఘట్టం ) పౌరాణిక పద్య నాటక ప్రదర్శన జరిగింది. ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్న ఈ నాటక ప్రదర్శనలో శ్రీ కష్ణుడుగా ఎమ్. సర్వేశ్వర్‌రావు, ధర్మరాజుగా చిట్టి బాలనాగేశ్వర్‌రావు, భీముడుగా వి. సూర్యప్రకాష్, అర్జునుడుగా పి. మంగపతిరావు, నకులుడుగా వి.ఎల నరసింగరావు, సహదేవుడుగా బి. శ్రీరామ్, ద్రౌపదిగా సి.హెచ్.వి.ఆర్.కె మూరిలు నటించి కళాభిమానుల చే కళాభివందనములు అందుకున్నారు. నాటక ప్రదర్శనకు మేకప్ బి. పరమేష్ అండ్ పార్టీ అందించగా చిట్టి బాలనాగేశ్వర్‌రావు నిర్వహణలో, ఎమ్. సర్వేశ్వర్‌రావు సమర్పణలో వి. సూర్యప్రకాష్ దర్శకత్వం వహించారు. ప్రదర్శనకు లైట్స్, మైక్ బాబు సౌండ్స్, దృశ్య బంధనం సురేష్, సహకారం శర్మ అండ్ ఎల్. బుగ్గయ్యలు అందించారు. నాటక ప్రదర్శన అనంతరం దేవాలయం కార్యదర్శి పి.వి.కె సోమయా జులు కళాకారులను, టెక్నీషియన్స్‌ను శాలువాలు కప్పి, దేవతల ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ప్రదర్శన తిలకించిన ప్రముఖులలో చెరువు పినకపాణి శర్మ, గుంపుల సుదర్శన్, బంగారు వెంకటయ్య, రాంమోహన్, మల్లాడి రమణ, కెవిఎస్ చలపతి, పెళ్లూరి సత్యనారాయణ, నాగరాజు, పుండరీకాక్షుడు, బసవయ్య, కొప్పోలుజగన్నాధరావు, కుప్ప క ళ్యాణ్, స్వర్ణ శ్రీనివాస్, కృష్ణాదిశేషు, వేదనభట్ల శాస్త్రి తదితరులు ఉన్నారు.

## శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామిని దర్శించుకున్న పవన్ కుమార్ గౌడ్ దంపతులు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఏకాదశి పర్వదినం సందర్భంగా సికింద్రాబాద్ రేజిమెంటల్ బజార్ లోని పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ దంపతులు పాండురంగ విఠలేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సభ్యులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ని ఘనంగా సత్కరించారు ..



కాప్రా, మేజర్ న్యూస్. రాంపల్లి శ్రీనగర్ కాలనీలో అంబికా ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీని ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డి నాదం బిజెపి నాయకులు , సోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం సంబురాల్లో కార్పొరేటర్



రహమత్నగర్... మేజర్ న్యూస్.... మొహరం పండుగను పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ ఫేస్ 2 బస్తీలో జరిగిన వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ముఖ్యంగా అతిథి గా పాల్గొని దట్టిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొహరం పండుగ అనేది త్యాగానికి ప్రతికగా నిలుస్తుందని పేర్కొంటూ ముస్లిం సోదరులకు మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎత్తరీ అంతయ్య, భాస్కర్. మన్సూర్, సింగరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. మొహరం పండుగ సందర్భంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధి ఇందిరానగర్ కాలనీలోని పీర్లకొట్టం ను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు సందర్శించి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే అవసరం

- జెకెఏ తెలంగాణ చీఫ్ షిహాన్ రాపోలు సుదర్శణ్
- మేడ్చల్ జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్‌కు ఇన్‌స్ట్రక్టర్, జడ్జీ, ఎగ్జామినర్ లైసెన్స్‌లు



ముఖ్య అతిథులతో విద్యార్థులు, మాస్టర్లు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 17) : ఆత్మ రక్షణ కోసం విద్యార్థినీ విద్యార్థులకు కరాటే ఎంతో అవసమని జపాన్ కరాటే అసోసియేషన్ సౌత్ ఇండియన్ చీఫ్ అండ ఎగ్జామినర్ షిహన్ రాపోలు సుదర్శణ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి అంజనీ టెక్నో స్కూల్‌లో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ, మేడ్చల్ జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జెకెఏ షాటో ఖాన్ కరాటే బెల్ట్ టెస్ట్‌లతో పాటు జపాన్ డిప్లమా క్యూ1, క్యూ2, క్యూ3 టెస్ట్‌లోని వారికి కిహన్, కాటా, గోహన్ కుమితే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజని టెక్నో పాఠశాల చైర్మన్ సామల సందీప్ రెడ్డితో కలసి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ఈ సందర్భంగా రాపోలు సుదర్శణ్ మాట్లాడుతూ కరాటే ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని సూచించారు. కరాటే ఆత్మ రక్షణతో పాటు పిల్లలకు చదువలో ఏకాగ్రతకు, ఇమ్యూనిటి పవర్‌ను పెంచుతుందన్నారు. సమాజంలో జరిగే ఆరాచకాల నుంచి తమకు తాము రక్షించుకోవడానికి కరాటే యుద్ధ విద్యను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో కరాటేను పాఠ్యాంశంగా చేర్చాలని, అంతే కాకుండా విద్యార్థులకు శిక్షణ ఇప్పించాలని కోరారు. అనంతరం అంజనీ టెక్నో స్కూల్ చైర్మన్ సామల సందీప్ రెడ్డి చేతలు మీదుగా పాల్గొన్న 90 మంది కరాటే విద్యార్థులకు క్యూలేవల్ రెడ్, ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్ బెల్టులు, ప్రశంస పత్రాలను బహుకరించారు.





లైసెన్స్ పొందిన గుగులోత్ గోవింద్ నాయక్.

ఈ మేరకు సందీప్ రెడ్డి మాట్లాడుతూ కరాటే విద్యార్థులలో మానసిక శారీరక ఎదుగుదలతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపోందిస్తుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు కరాటే విద్య నేర్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు జెకెఏ మేడ్చల్ జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఇన్‌స్ట్రక్టర్ లైసన్స్, జడ్జి లైసన్స్, ఎగ్జామినర్ లైసెన్స్ పోందడం జరిగిందని గుర్తు చేశారు. ఈ లైసెన్స్‌లు రావడానికి కారుకులైన తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శణ్, ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ షిహాన్ ఆనందరత్నలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ సభ్యులు ఆర్.సంతోష్ కుమార్, పి.శ్రీనివాస్, ఎస్.నాగరాజు, ఆర్.కీర్తన, ఎం.సాయి కిరణ్, అక్షయ్ కుమార్, అజిత్, అవనీష్, ప్రిధ్వీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





ముఖ్య అతిథితో అసోసియేషన్ సభ్యులు.

# సీజనల్ ముప్పు..

- వర్షాలతో ఇప్పటికే మొదలైన జ్వరాలు
- పొంచి ఉన్న డెంగీ ముప్పుతో మృత్యు వాతలు
- పత్తా లేని ఫాగింగ్
- గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య లోపం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై,17)ః వర్షా కాలం ప్రారంభమై.. వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు మొదలైనాయి. కొద్ది రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడే నీళ్లు నిలుస్తున్నాయి. దోమలు విజృంభిస్తున్నాయి. ఫలితంగా మలేరియా, టైఫాయిడ్ డెంగీచికున్ గున్యా వంటి వైరల్ జ్వరాల కేసులు నమోదు అవుతున్నాయి. రోగులతో ఆసుపత్రులు కిట కిటలాడుతున్నాయి. మరో వైపు విష జ్వరాలు భయపెడుతున్నాయి. వర్షాకాలం మొదలు కావడంతో రకరకాల వ్యాధులు కూడా పొంచి ఉండే ప్రమాదం ఉంది. దోమలే వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తికి ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇవి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, మురుగునీటి కాల్వలు, చెత్త అపరిశుభ్ర వాతావరణంలో గుడ్లు పెట్టి బాగా వ్యాప్తి చెందుతాయి. ఇందుకు వీలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు యంత్రాంగం తీసుకుంటే అదిలోనే వ్యాధులను కట్టడి చేయవచ్చుననే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

**పొంచి ఉన్న డెంగీ...**

వర్షాకాలం మొదలు కావడంతో డెంగీ ముప్పు పొంచి ఉంది. వాస్తవానికి దోమల వృద్ధి చెందడం తో ఫలితంగా డెంగీ ముప్పు కూడా పొంచి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఒకరు మృత్యు వాత కూడా పడ్డారు. మిగితా జ్వరాలతో పోలిస్తే డెంగ్యూలో మర ణాలు ఎక్కువగా సంభవిస్తుంటాయి. దానికి కారణం ప్లేట్ లెట్లు పడిపోవడం , రక్తంలో రక్తకణాలతో పాటు ప్లేట్ లెట్స్ కూడా ఉంటాయి. ఇవి శరీరానికి గాయం అయినప్పుడు రక్తం గడ్డ కట్టేలా చేస్తాయి. ఇవి లేకపోతే శరీరంలో ఇంటర్నల్ బ్లీడింగ్ జరుగుతుంది. మామూలుగా ఒక వ్యక్తి లో ఇవి 1.5 లక్షల నుంచి 4.5 లక్షల వరకు ఉంటాయి. డెంగ్యూ సోకినప్పుడు వీటి సంఖ్య తగ్గిపోతుంది. ఒక్కో సారి డెంగ్యూ గుర్తించే సరికే పరిస్థితి చేయిదాటి పోవచ్చును. అందుకే అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే జ్వరం వచ్చినప్పుడు రక్తకణాలు పడిపోవడం సర్వ సాధారణం. ప్లేట్ లైట్లు పడిపోయిన ప్రతీ జ్వరాన్ని డెంగీగా భయపెట్టి ప్రైవేట్ ఆసుపత్రుల్లో దోపిడికి పాల్పడుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. 50 వేలకు పైగా రక్తకణాలు ఉన్నా ఐసియూలో ఉంచి అదనంగా కణాలు ఎక్కిస్తున్నారు. నాలుగైదు రోజులుగా ఆసుప్రతిలోనే ఉంచుకుని రూ.30 వేల నుంచి లక్షల రూపాయల వరకు బిల్లులు వసూలు చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యంగా జరుగు తున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతు న్నాయి. అయిన వారి దోపిడి ఆగడం లేదని బాధితులు పేర్కొంటున్నారు. డెంగీ ఉన్నా లేకపో యినా కొన్ని ప్రైవేట్ ఆసుప్రతిలో రోగులను భయందోళనకు గురి చేస్తూ డబ్బులు గుంజుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

**పత్తా లేని ఫాగింగ్....**

జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పట్టణాల్లో ఫాగింగ్ పత్తా లేకుండా పోయిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పలు పంచాయతీలలో ఫాగింగ్ యంత్రాలు ఉన్నా నిధుల కొరత తో ప్రత్యేక పాలనలో వాటిని ము ట్టుకోవడం లేదని, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదనే వ్యాఖ్య లు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి ఏటా వర్షాకాలంలో ఫాగింగ్ యంత్రాలతో దోమల నివారణ కు చర్యలు చేపట్టేవారని ప్రస్తుతం అది కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోంది. దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి.

అధికార యంత్రాంగం ముందే జాగ్రత్తలు తీసుకుంటే ప్రజలను వ్యాధుల బారి నుంచి రక్షించ వచ్చు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలి. తాగునీటి పైపులైన్ల మరమ్మతు, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పొడి చల్లడం, క్లోరినేషన్ చేయడం తదితర ప్రత్యేక చర్యలు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులు వ్యాపించ కుండా కట్టడి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- దోమ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ జి.శ్రీకాంత్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 17)ః రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ ఉద్యమంలో ముందు ఉండి పోరాడిన వికారాబాద్ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్ మోహన్ రెడ్డికి ప్రభుత్వంలో మంత్రివర్గ పదవి ఇవ్వాలి కష్టకాలంలో పార్టీని తన భుజాలపై మోస్తూ వ్యాపారాలన్నీ వదులుకొని ప్రజల మధ్యలో ఉంటూ పార్టీని ముందుకు నడిపిస్తూ ఉన్నటువంటి వ్యక్తి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి దయచేసి ఎమ్మెల్యేడాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కి తెలంగాణ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటూ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దోమ మండల్ జి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

మరికల్‌లో భక్తిశ్రద్ధలతో

# మొహరం పండుగ వేడుకలు



నిమజ్జనానికి వెళ్తున్న పిర్లు.



పీర్ల దగ్గర అలయ్ బలయ్ ఆడుతున్న యువకులు.

చౌడపూర్, మేజర్ న్యూస్ (జూలై 17)ః చౌడపూర్ మండలంలోని మరికల్ గ్రామం లో బుధవారం మొహరం పండుగను హిందూ, ముస్లింలు కులాలకు అతీతంగా జరుపుకొన్నారు. నాలుగు రోజుల పాటు ప్రధాన కూడల్లో నిలబెట్టిన ఫీర్ల చుట్టూ అలయ్, బలయ్ ఆడుతూ.. పాటలు పాడారు.సాయంత్రానికి పీర్లను గ్రామంలో ఊరేగింపుగా నిమజ్జనానికి తరలి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న నీలం మధు ముదిరాజ్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 17)ఃబీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సమాజంలో సరైన గుర్తింపు రావాలంటే ప్రతి ఒక్క బీసీ బిడ్డ రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. బీసీ వాదాన్ని గ్రామ గ్రామాన తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రలింగం, ఆనందం, కృష్ణయ్య, సరిత, గాదె వెంకటేష్, సత్తయ్య, గణేష్, ల్యాగల శ్రీనివాస్, నరేష్, ఆంజనేయులు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ వేడుకలు



నిమజ్జనానికి వెళ్తున్న పిర్లు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 17)ః

కుల్కచర్ల మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మొహరం పండుగను హిందూ, ముస్లింలు కులాలకు అతీతంగా జరుపుకొన్నారు. నాలుగు రోజుల పాటు ప్రధాన కూడల్లో నిలబెట్టిన ఫీర్ల చుట్టూ అలయ్, బలయ్ ఆడుతూ.. పాటలు పాడారు. సాయంత్రానికి పిర్లు నిమజ్జనానికి తరలి వెళ్లాయి.

# ఆశీర్వదించారు.. అభివృద్ధి చేసి చూపిస్తా...



బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్‌గా
పదవి బాధ్యతలు స్వీకరించిన మేయర్ అజయ్ యాదవ్.

- బోడుప్పల్ నగర్ మేయర్‌గా సేవ చేయడం నా అదృష్టం
- మేయర్ పదవి బాధ్యతలు స్వీకరించిన అజయ్ యాదవ్
- పక్కా ప్రణాళికలతో బోడుప్పల్ కార్పొరేషన్‌ను ప్రగతి పథంలో నడిపిస్తా..
- అసమర్థ పాలనతోనే అభివృద్ధి కుంటుపడింది అందరితో మమేకమై ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా..
- పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు
- **బోదుప్పల్ నూతన మేయర్ తోటకూర అజయ్ యాదవ్**

మేడిపల్లి, మేజర్ న్యూస్ (జూలై 17)ః ఆశీర్వదించారు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం తొలి ఏకాదశి కావడంతో శుభముహూర్తాన ప్రత్యేక పూజలు నిర్వహించి బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ చాంబర్లో పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ నగర మేయర్ గా సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టమని, అతి తక్కువ కాలమే తనకు గడువున్నా.. గత నాలుగున్నరేళ్ళలో చేయని పనులు తాను చేసి చూపిస్తానని అన్నారు.బోడుప్పల్ కార్పొరేషన్ ఇన్నాళ్ళు అసమర్థ పాలనతో వెనకబడి పోయిందని ఇకపై ప్రగతి పథంలో పయనించేందుకు పక్కా ప్రణాళికలతో ముందంజలో పరుగులు పెట్టిస్తామన్నారు. అనేక కాలనీలు, బస్తీలలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు, రోజు విడిచి రోజు తాగు నీటి సరఫరా అయ్యేలా చూస్తానని తెలిపారు. ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వీధిదీపాల ఏర్పాటు వంటి మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధ్యాన్యతనివ్వనున్నట్లు వివరించారు. వరదల ఉధృతితో లోతట్టు ప్రాంతాలు మునకకు గురి కాకుండా ఎస్ఎన్డీపీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ లైన్ పనులు తిరిగి ప్రారంభమయ్యేలా సీఎం దృష్టికి తీసికెళ తానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రామలింగం, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



బోడుప్పల్ నగర మేయర్ అజయ్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ రామలింగం.

★ బోడుప్పల్ కార్పొరేషన్‌లో పచ్చదనం పెంపొందించాలిః
నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్



కౌన్సిల్ సమావేశం హాల్లో మాట్లాడుతున్న
మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని బోడుప్పల్ నగర పాలక సంస్థ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 2 వ డివిజన్ లోని కనకదుర్గ కాలనీ లో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమిషనర్ రామలింగంతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు ఆక్షిజన్ ఎంతో అవసరమని,బావితరాలకు ఆస్తులకు బదులుగా ఆక్షిజన్ ని అందించాలని అన్నారు. ప్రజా సంక్షేమానికి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఇంట్లో విధిగా మొక్కలు నాటాలని,ఆరోగ్యమైన జీవితానిక మొక్కలు నాటి ప్రకృతి కోసం పచ్చదనాన్ని పెంచాలన్నారు. కమ్యూనిటీ భవనాల్లో, ప్రభుత్వ పాఠశాల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలునాటాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని పారద్రోలి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,కొత్త దుర్గమ్మ సింగిరెడ్డి పద్మారెడ్డి,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బూక్యా సుమన్ నాయక్, కొత్త లక్ష్మి రవిగౌడ్,సీసా వెంకటేష్ గౌడ్,నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్,దానగళ్ల యాదగిరి, కొత్త విక్రమ్ గౌడ్, కొత్త సుశాంత్ గౌడ్, గణేష్, కాలనీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మేయర్ అజయ్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు.

వన మహోత్సవంలో మొక్కలు నాటుతున్న మేయర్ అజయ్ యాదవ్, కార్పొరేటర్లు.






మేరర్ అజయ్ యాదవ్ శుభాకాంక్షలు తెలుపుతున్నా కార్పొరేటర్లు

# లేఔట్ చేసిన భూమికి ధర్జాగా దరణి పాస్ బుక్కులు, రైతుబందు

- రైతుబందు సొమ్మును పొందిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి
- సొమ్మును రికవరి చేసి, ధరణి పాస్ బుక్కులను రద్దు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్న ప్రజలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై, 17): గత ప్రభుత్వ హయాంలో అధికారుల అండదండల తో లేవుట్ గా మారిన భూమికి ధరణి పాస్ బుక్కులు, ఆపై రైతు బందును అక్రమార్కులు దర్జాగా పొందారు... ఈ అక్రమార్కులు 2021 నుంచి 2024 వరకు మూడేళ్ళ పాటు రూ.1,61,375 రైతుబందు సొమ్మును స్వాహా చేశారు. స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరుపగా ఈ ఆక్రమ తంతు బయటపడింది.వివరాల్లోకి వెళితే.. మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్‌పేట గ్రామ రెవిన్యూ పరిధిలోని దర్గా సమీపంలో గల ప్రజయ్ ఇంజనీర్స్ సిండికేట్ (సెలబ్రిటీ రిసార్ట్) పక్కన సర్వేనెంబర్లు- 1211, 1213/ఎ, 1214, 1215, 1216 లలో 11- 26 ఎకరాల వ్యవసాయ పట్టా భూమిని 2003లో జయఈశ్వర్ రెడ్డి,మాహేశ్ రెడ్డి, రాజవెంకట్ రెడ్డిలు కొనుగోలు చేశారు. తర్వాత ఈ భూమిని గ్రామ పంచాయతీ నుంచి లేవుట్ అనుమతి పొంది లేఔట్ చేసి ప్లాట్లుగా మార్చా రు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దర్జాగా నడిచిన అక్రమ తంతు..... కాగా లేవుట్ చేసి ప్లాట్లుగా మార్చిన భూమికి సంబందించి భూ యజమానులు జయఈశ్వర్ రెడ్డి, కోతూరు మహేశ్ రెడ్డి, కోతూరు రాజావెంకట్ రెడ్డిలకు సంబంధిత ఉన్నతాధికారులు ధరణి పట్టాదారు పాసుబుక్కులను జారీ చేసి ఇచ్చారు. 2021 సం.లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు ఉన్నతాధికారులు అక్రమాలకు పాల్పడి నిబందనలకు నీళ్లోదిలి విరుద్ధంగా ఆ భూ యజమానులకు దర్జాగా ధరణి పట్టాదారు పాస్ బక్కులను జారీ చేసి ఇచ్చినట్లు మండల రైతులు ఆరోపిస్తూ, అందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రైతు బంధును రికవరీ చేయాలి:**

**శామీర్‌పేట గ్రామ రెవెన్యూ పరిధిలో లేవుట్ల భూములకు భూ యజమానులు** శామీర్‌పేట గ్రామ రెవెన్యూ పరిధిలో లేవుట్ల భూములకు భూ యజమానులు జయఈశ్వర్ రెడ్డి, మహేశడ్డి, రాజవెంకట్ రెడ్డిలు ఆక్రమంగా పొందిన రైతుబందు సొమ్ము రూ. 1,61, 375ను ప్రభుత్వం వెంటనే రికవరి చేయుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని మండలంలోని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలాగే లేవుట్ ప్లాట్లకు అక్రమంగా పొందిన ధరణి పట్టాదారు పాస్ బుక్కులను కూడా వెంటనే రద్దు చేసి అవినీతికి, అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిన సంబందిత రెవెన్యూ అధికారులను, భూ యజమానులను ఉపేక్షించకుండా తగు వేటు వేయాలని మండలంలోని రైతులు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.